శివాజీ మహారాజు చరిత్రము

13412

శ్రీ చెలికాని లచ్చారావుగారు,

(సంపాదకులు.)

శ్రీ

మహిజామనోహరశతకము.



శ్రీ రామవిలాసముద్రాక్షరశాల,

చిత్రాడ.

1921.

వెల రు 0—2—0 అణాలు.

ఈ ఆంధ్ర భాషా విలాసిని కి

ఇదియొక తెలుఁగు మాసపత్రిక,

పత్రికాధిపతి, కావ్యనిధి,

శ్రీ చెలికాని లచ్చారావుగారు.

ఇందు సుప్రసిద్ధకవులు రచించిన పద్యకావ్యములు, గద్యకావ్యములు, నాటకములు, శతకములు, పూర్వకవుల యముద్రితగ్రంథములగు పురాణప్రభృతులు ప్రకటింపఁబడుచుండును.

సంవత్సరమునకు చందా 3—0—0 లు మాత్రమే.

— ఈసంవత్సరమునఁ బ్రకటింపఁబడు గ్రంథములు. —

1. శ్రీరామునిజీవితచారిత్రము—పత్రికాధిపతి.
2. ప్రభావతీప్రద్యుమ్న నాటకము—శతావధానులు తిరుపతివేంకటకవులు.
3. కాదంబరి వచనము-అష్టావధాని సత్యవోలు సోమసుందరకవిగారు.
4. కవిప్రభునామ గుంభిత విచిత్ర పద్యగర్భిత కందపద్య సర్వేశ్వర శతకము—శతావధానులు కీ॥ శే॥ దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రులుగారు.
5. మిత్రవిందాపరిణయము—కీ॥ శే॥ శ్రీరాజా రావు జనార్దన రంగారాయణింగారు. (బొబ్బిలిసంస్థానము)

కార్యదర్శి,

ఆంధ్రభాషావిలాసినీ కార్యస్థానము,

చిత్రాడ,

పిఠాపురపోస్టు, గోదావరిజిల్లా.

శ్రీ రస్తు.

మహిజామనోహర శతకము.

శ్రీరమణీమనోహర య
శేషఋషీశ్వర దేవతాశ్రితా
పూరిత పాదపద్మముల
కున్ బ్రణమిల్లి రచింతు నేఁడు సం
సారగభీరఘోరతరసాగర మేను తరించఁగోరి నీ
తారకనామ కావ్యము యథావిధిగా మహిజామనోహరా.

ఉ. రేమెలవంశసంభవుఁడ రేణిగ నార్వెంగోత్రజుండ నో
రామ సుఘారిభంజన సురార్చితవిగ్రహ రామ దాసుఁడన్
కామమెలర్ప నొక్క శతకంబును గానుకగా నొనర్చి మీ
వామపదాబ్జముల్ గొలుతు వ్యాసనుతా మహిజామనోహరా.

ఉ. అప్పయసూరి సౌమ్యగుణ సంచితశీలిని వెంకమాంబనున్
ఒప్పుగఁ బెండ్లియాడి ధర నుత్తమచర్యలఁ గీర్తిఁ బొందె యా
కప్పురగంధికిన్ చతురగర్భజరామయ నామధేయుఁడన్
దప్పకఁ జేతుమీభజన దాసుఁడనై మహిజామనోహరా.

ఉ. ధైర్యమును న్మహాత్వమును ధార్మికము న్ధనధాన్యసంపదౌ
దార్యమహాతపస్విభయదాకృతి పండితకోటికి న్సదా
వార్యము సూరిసట్టిపరివాది భయంకరయార్యణంఘురా
చార్యుల శిష్యుఁడ న్విమల చక్రధరా మ.

ఉ. బాధలుమాన్పి ధీరపరిరక్షిభయంకరులైన రావు గం
గాధరరామరావు కరుణారసభావముఁబూని జోరివే
మాధవ దుర్గనుత్రిపురమందు నివాసముఁజేయుచుండె మా
రాధమనోహరా కలుషరాగహరా మ. 5

ఉ. శ్రీరమణీయ మీచరణసేవయు మా కనయంబొసంగుమీ
తారకనామమంత్రమును దాండవమాడఁగ నానుజిహ్వపై
ధారణఁజేసి నాయఘము తర్లఁగఁజేయుము శేషశాయి మీ
బారికిఁజేరినాఁడనుమి పాపహరా మ. 6

ఉ. పావనరామమంత్రమును పాటిగఁబొందుట యెన్నఁడబ్బునో
భావమునందు మీచరణపద్మము లెప్పుడు నిల్పుటెన్నఁడో
భూవర మీదయారసము పూర్ణముగా మఱివచ్చుటెప్పుడో
పావనుఁజేయ శక్తుఁడవు పాపహరా మ. 7

చ. పదములునమ్మినాఁడ నతిపామరుఁడంచుఁ దలంపకయ్య మీ
సదమలపాదపద్మములు సారెకుఁ గొల్చినవారిదోషముల్
పదపదమంచుఁ ద్రోసివటు పాయక నామొఱయాలకించి నీ
వదనముఁ జూపవేమిటికి వాలిహరా మ. 8

ఉ. రమ్మిఁక జాలమేల నను రాపులఁబెట్టకు దాసకామ ని
న్నమ్మితిరామ నీదుదయ నాపయి నించుకరావదేమి మీ
కమ్మతి దేహమింకనిజ మారడిఁబెట్టకు సూరికామ ని
న్నమ్మికచేతఁ గొల్చెదను నామదిలో మ. 9

ఉ. ఓరఘురామయంచుఁ బలుకోరికఁబిల్వఁగ నేలరావు రా
నేరము చాలఁగల్గినను నీరజనాథ సహింపఁగాఁదగున్
గూరిమిచేతనీవు నను ఘోరభవాంబుధిలోన వేసటల్
దూరముఁజేసి యేలుమిఁక దోషహరా మ.

ఉ. కాముకుఁడంచు నీవు నన్నుఁ గాలభటాళికిఁ జేర్పకయ్య యో
తామరసాక్ష దీను నిటుఁ దాపమునొందఁగ నేఁచ నాయమా
కోమలదేహ నామనవిఁ గూరిమితో వినరాద నాపయిన్
దామస మేలనీకు నిటుఁ దాసునిఁగా మ. 11

చ. ఘనుఁడవటంచు నమ్మితి నఘాళులఁదోలుము రామదాసుని
న్ఘనతగఁ బ్రోచినావ ననుఁగంజదళాక్ష నిరాకరించుట
న్మనమున నెన్నఁ డెంచకు రమాపతి యెట్లుఁదలంచినావో యీ
తనువును నమ్మలేమర సదా మదిలో మ. 12

ఉ. వాసిఁదొలంగి నీభటులు వ్యాధినిఁబొందినఁ గీర్తియేరిదో
రోసములేక దాసునెడ రూఢిగఁ బ్రోచెడివాఁడవంచు నే
దోసిలియొగ్గి సంస్తుతులు దోషహరా నినుఁ జేయుచుందు నీ
దాసులలోన నేనొకఁడ దాసుఁడనై మ. 13

చ. కరివరునేలినావు మునుఁ గొంతయొకింతయు లేక కాకమున్
శరణని వేఁడఁగానె దయశాలివినై కరుణించినావు నా
మొరవిని కావవేమి నిను మోదముతో స్తుతిసేయుచుందు నో
తరణికులేశ యీభవము ధన్యతకై మ. 14

ఉ. చూడఁగ నీపదద్వయముసొంపు నుతింపఁగ నెంతవాఁడ నే
వీఁడను నీదుభక్తియును వేమరపాటునునైన నామదిన్
వేఁడెద రామరామయని వేడుకతోడ భజింపుచుందు నీ
వాఁడను నన్నుఁబ్రోవు మిఁక వాలిహరా మ. 15

ఉ. వాదముజేసి దానపరివార జనంబులలోన నుండెడ
న్మాదనినీవు యేవిధము మాయలుజేసిన నీదుభక్తిచే
వాదరిజేరకుండగను నారనిదాసులు మెచ్చరో లెద
న్వాదమె మీకునాకు మరివాలిహరా మ. 16

చ. మరణమునొందువేళ నిసుమాటికిపన్నగశాయి యంచునే
దిరముగఁబల్కఁజాల ననుదీనదయాపర యేమిఁజేతునో
యిరవుగనిప్పుడేమదిని యీశ్వరపూజిత నీదునామము
ల్తరచి తలంపఁగోరెద సదా మదిలో మ. 17

ఉ. జాలముసేయఁగాఁదగదు చాలురనాపయి పంతమేలరా
జాలియొకప్పుడైన ననుఁ జాలఁగనమ్మిన వాఁడటంచు నా
పాలిటఁబుట్టవాయె భవబంధములే గతిఁ బాపువాఁడవో
మాలితబాధ బెట్టకిక దోషహరా మ. 18

ఉ. దాసులువెంట వత్తురని దానవమారగ వైనతేయునిన్
వాసిగఁజూచి నీవతని వాహనమౌటకుకి కారణంబగున్
భాసురహస్తిగుబ్బములు పల్కితియుంతఁగ వైనతేయునిన్
వాసిగనెక్కఁ నేమిటికి వాలిహరా మ. 19

ఉ. నారదగానలోల తను నామొఱవీనుల నాటదాయెనో
తారకరామనామములు దాసులుపాడుచు చుట్టుకుండిరో
పారములేని పాతకని భారముదానిని యూరకుంటివో
నేరములేదు యుండినను నేలగదే మ. 20

ఉ. విన్నపమాలకించు పరవీరభయంకర నీదునామముల్
సన్నుతిఁజేయుదాసులకు సాదరమొప్పఁ దొసంగినావు; నీ
కన్న మహాత్ముఁడున్ గలఁడె కానకపోయితి నిన్నినాళ్లు నా
కన్న దురాత్ముఁడున్ గలఁడె కంసహరా మ. 21

ఉ. చిత్తమునందు నీపయిని చింతయొకప్పుడు మానలేదు నీ
చిత్తమునందు నన్నరచి చిక్కులుబెట్టఁగ నేల రామ యీ
చిత్తమునింత శోకముగఁజేసితె దాసుఁడు రొమ్ములొచ్చు యీ
చిత్తము కెట్లుఁబోచినదొ చిక్కదురా మ. 22

ఉ. ఎంతని వేడుకొందు నిను యేమనిదూరుదు యేమిచేతురా
పంతముకెంత వాఁడ బలువంతము శేయకు వానార్వజాల నీ
వింత శిలాత్ముకుండవని తెన్నడెఱుంగక పోయినాను నే
నింతటిలోన తేలిగని యెంచకుమీ మ. 23

చ. కరివరునిన్ విభీషణుని గాకమునున్ గుహునిన్ కుచేలునిన్
మరియును కుబ్జనున్ రవికుమారుని నాదిగఁగాదివారు గా
నరమరలేక నీవు ప్రోచుటుఁ నన్నొకనిన్ దయఁజూడకుందువా
పరమ మునీంద్రయోగి జనపాపహరా మ. 24

ఉ. ఏమిర రామ నన్నిటులనేచుట ధర్మముగాదు యేలరా
పామరుగాచుటే బిరుదుపావన రామతలంచి చూచినన్
భామరుగానివాని పాలనఁజేయుట గాదు కేశవా
నీమదినెంచిచూడు మిఁక నిక్కమురా మ. 25

ఉ. ఒక్కొకవేళ నిన్మదిని నో రఘువీరదలంపకుండు వే
రొక్కొకవేళ మీసొగసురూపము జూపుమటంచు వేడుదున్
మక్కువచేతవీనిని సమర్థ్యముచేయుము నీమనంబులో
తక్కినకోరికేల పటుదైత్యహరా మ. 26

ఉ. నీదయరాదు నాపయిని నే డెవరిన్ శరణంచమందునో
యాదవవంశ పావనుఁడ యాదరమించుక పుట్టదాయె నీ
పాద సరోరుహంబులను భావములోపల వేడువారికిన్
నీదగు సన్నిధిద్బితివి నే సురునా మ. 27

చ. సనకసనందనాది మునిసంఘము చాలుసటంచు నామొర
ల్దినమును వీనులన్విని యదీక్షవహించియుండిరో వకుంటివో
వనుసటుగాక చాలగనునా వద్ద కట్టవలంచినాడవో
మనమున కుందుబుట్టనిక మాన్యగదే మ. 28

చ. పరులను వేడనంటి నినుఁ బ్రార్థనఁ జేయుచునుంటి నిత్యమున్
దరగని పాదసేవయును దాసునకిమ్మనుమంటి శ్రీహరీ
పరమపదంబొసంగుటకుఁ బాత్రుఁడనైతినొ లేదొ తెల్పవే
పరమదయాంతరంగ బహుపాపహరా మ. 29

చ. పటుతరమైన మాయలకు పన్నగభూషనుతప్రతాప నే
నెటువలె నోర్చువాఁడ జగదీశ్వర నన్నను గావకున్న యా
చటులతరమ్ము నన్నదుకుఁ జిమ్ముచునుండెడి పాపవారధిన్
యెటుదరిఁ జేరువాఁడ నిఁక నేలఁగదే మ. 30

ఉ. ప్రోచిన నీవు నన్ను విడఁజూచిన నీకృపఁ గోరి యుంటితిన్
భూచరఖేచరాళికిని బోషకకర్తవు నీవె రామ చైఁ
జాచి కృపాకరుండవని సంతసమంద భయంబుఁ గోరితే
మోచన బుట్ట దిచ్చుటకు యోగినుతా మ. 31

చ. శరణని మిమ్ము వేడఁగను శత్రునితమ్ముఁడటంచు నీమదిన్
నిరసన బుట్టకుండఁగను నెమ్మదిగా దయనేలినావు నే
నిరతము నిన్నుఁ గోరి కరుణించు మటంచు భజించి వేడఁగా
కరగదు నీమనం బెటులు కంసహరా మ. 32

ఉ. భావజశత్రుమిత్ర భవబంధవిమోచన శత్రుదీపికా
పావన నీలగాత్ర నవపద్మదళాయతనేత్ర శ్రీకరా
భావనమాలసూత్ర ఘనపంకజధామత మాకళత్ర నా
భావమునందు కల్మషము బాపఁగదే మ. 33

ఉ. రంగదరాతిభీషణమణీరాజవిరాజితభూష గోపికా
సంగనమగ్రినేష వనయుంబున దానవనాళిపోష ని
ర్భంగతరంగసంఘముల పావపయోనిధిశోషకా మదు
ర్వంగతిఁ బొందకుండఁగను జేయఁగదే మ. 34

ఉ. దానవసంహారాయ రణదర్పిత శూరహరాయ సేవకా
ధీనదయారసాయ జగదేక విరాట్పురుషాయ శ్రీరమా
మానసపద్మభృంగ తులిత సితమంగళవిగ్రహాయ నా
మో నమయంచు మ్రొక్కెదను బ్రోవగదే మ. 35

ఉ. దీనజనాళిఁ బ్రోచుటకు దిక్కెవరింకను సామియీవిధిన్
దీనతఁ బెట్టనేల భవదీయకటాక్షము రాద నాపయిన్
కానిర నిన్ను నమ్మగను కష్టము బెట్టఁదలంచినావు గా
కానక చేసితి న్నఘము గావగదే మ. 36

ఉ. ఎన్నఁగరాని యాయముని హింసకులోఁబడకుండ మున్నెవో
పన్నగశాయి కాయమున బల్మియుదప్పక మున్నెవో మహా
పన్నశరణ్య కాలభటబాధలు హెంతకమున్నె రామ మీ
సన్నుతపాదపద్మములచాటున నుంచుము ప్రేమతోడ నా
విన్నప మాలకించు యతివేగముగా మ. 37

ఉ. రామయనేక రాక్షసవిరామ సదానుగుణాలలామ నీ
నామ సుధారసంబుమరి నాకునుదృప్తిని బొందనియ్యవే
సామజరాజరక్షకుఁడ సంతతము న్భజియించి నమ్మితిన్
కామ వికారముల్లణఁచి కావగదే మ. 38

ఉ. చేసితి దుష్టకృత్యములు జీర్ణవయస్కుల జూచినవ్వితిన్
రోసితి సజ్జనుల్పయిని రోసముజేసితి రామరామ నేఁ
జేసిన నేరముల్దలఁచి చిక్కులుబెట్టకు దాసకామ నీ
దాసులలోన నేనొకఁడ దాసునిగా మ. 39

ఉ. పాపములన్ని నీవు తొడఁబాపెసి సామివటంచు నమ్మితిన్
యాపదఁబాపవే పరమయార్తశరణ్య కృపాకరుండవై
జూపుము నీదురూపమిటు సూరిజనస్తుత నీవెదిక్కు ను
ద్దీపిత కల్పమూర్తి నచర దివ్యశరా మ. 40

చ. మనవివరాలుగా వినకు భాసురతేజ మదీయదోష ము
ల్లనిమి నిరంతరంబు కృపతోఁ బరిపాలనఁ జేయుమయ్య మీ
తనయుని మీఁదనింత దయదప్పిన వేళని కేమనందు నీ
మనమున కిట్లు దోచినద మంచిదటే మ. 41

ఉ. నీసరి దైవముల్గలరె నిశ్చయమా ధర మానవాళిలో
నాసరి పాతకుల్గలరె నమ్మిన దైవము నీవె పాపము
ల్వీసను జెందకుండ నను వేంకటనాయక జేయుమయ్య యీ
బాసను జేయకయ్య భవబంధహరా మ. 42

చ. అకటకనుండవీవు బహుళాపద బొందినవాఁడ నేను నీ
మతముకు జాలిబుట్టదెటు మంచిది బంగరురంగశాయి నా
పతితము మాన్ప వేరొకరు భారకులెవ్వరు నీవుదప్ప న
న్నితరులు లేరు గాచుటకు నేలగదే మ. 43

చ. దినముదినంబునందు యతిదీనుఁడనై ప్రబలి మాలుచుండఁగాఁ
గనికరమింత లేదా కటకంటినినైన నను జూడవైతివే
మనఁగలది ఘ్నకోప మిఁకమాని ననున్ గృపఁజూడుమయ్య మీ
తనయుఁడగాన నేను ఘనదైత్యహరా మ. 44

చ. సలలిత సిద్ధునామ జపసంగతి లింగ గిరీశగాను స
ద్వ్యాసిత పాదపద్మ భజదించుక లేను మహాత్త్వ భావమున్
దెలియ నహల్యగాను జగతీవర నీవ్యదునత్యభామలన్
దలఁపఁగ రావణానుజుని తమ్మునిగాను భవద్విలాసముల్
దెలిసి స్తుతింప నాతరమె దేవను తా మ. 45

ఉ. నీదగు రాకగోరి ధరణీతలమందున స్వాతివానకున్
మోదముతోడ శుక్తివలె భూమిజనాయక యున్నవాఁడ నా
మీఁదను నీకు నింతచల మెందుకు నిన్నునమ్మి యుంటి రా
రా దరిఁజేర్చి యేలగదరా కృపచే మ. 46

ఉ. ఫుల్లసరోజనేత్ర ఘనపుణ్యచరిత్ర విభూతిరాజితా
వల్లవ రాజపుత్ర శశివంశజనద్గుణమిత్ర గోపికా
యుల్లసరోజమిత్ర ఘనయోగిజనస్తుతిపాత్ర రామ నా
యుల్లములోపల న్నిలుము యోగినుతా మ. 47

చ. దురితభరంబు దోలి మరి తుచ్ఛమతంబు వధింపఁజాలి ని
బ్బరపు సుబుద్ధి నేలి పటుశానుజదూతలఁ బారదోలి శ్రీ
ధర తవ పాదపద్మ సుధధారఁ గ్రోలి భజించువాఁడె రా
తరగని పుణ్యశాలి ఘనదైత్యహరా మ. 48

ఉ. భావజకోటిరూప భవబంధవిదారణరూప పాండు రా
జీవయశఃకలాప పరచిత్తభయంకర చాప యో మహా
దేవనుతప్రతాప జగదేకవిరాజిత భూపరాగ దే
కావగదే ననుంగ్రవను కంసహరా మ. 49

చ. వలమచలంబునా యెడను వారిజనేత్ర దయాసముద్ర న
న్నలసటఁ బెట్టనీకు మఱి నాయముగాదని యెంత వేడినన్
పలుకవు యింకనే నెవరిపాలికిఁ జేరుదునయ్య యయ్య నీ
తలఁపునఁ జాలిఁ బుట్టఁదెటు దైత్యహరా మ. 50

ఉ. నీపదభక్తి నల్పుడ ననేకములైన దురంతకార్యముల్
పాపమనంబుచేత పరభామల కౌఁగిటఁ జిక్కఁజేసితిన్
పాపుడటంచు నన్ను నెడఁబాయకు స్వామి తరింపఁజేయవే
తాపముఁ నోర్వఁజాల పటుదైత్యహరా మ. 51

ఉ. నీదరిఁజేరినాఁడ బహునేరములెన్నక సాదరంబు చే
నాదుభయంబు దీర్చి శరణాగతచిహ్నను బొందవయ్య రా
మా దయయేలరాదు పరమాప్తుఁడవంచును కోరియుండితే
ఖేదము బెట్టుచుండితివి క్రూరహరా మ. 52

ఉ. కోరినకోర్కె లిచ్చెదని కుంభినిలోపల యార్యులందఱున్
భూరిగఁ జెప్పుచుండఁగను బొందుగ వింటి నిజంబునైతె సం
సారభయంబువాపి జారుతరంబగు మోక్షమార్గమున్
నేరములెన్నియున్న నిఁకనియ్యఁగదే మ. 53

ఉ. ఎన్నటికైన నిన్ను తుదియందున సంతసపాటుతోడ నా
కన్నులనిండఁ జూచుటకుఁ గల్గునొ గల్గదొ దెల్పవయ్య యా
పన్నతఁ జెందునయ్య భవబంధముచేతను బ్రోవవయ్య రా
వన్నపరాకదేల వినుమా మొరనున్ మ. 54

చ. దురితపయోధిలో మునిఁగి దోరకమున్నె జరాదిరోగముల్
బిరబిరవచ్చి యీతనువు బింకమునొంచకమున్నె కుత్తుకన్
గురగురలాడుచున్ కఫముఁగూడకమున్నె భజించదోషముల్
శిరమునఁగూల్పవయ్య పటుచక్రధరా మ. 55

ఉ. ధీరత నిన్ను వేడుటకుఁ దివ్యచరిత్ర ధృవుండఁగాను దై
త్యారిజనార్దనా పరమదైవమటంచు నుతింపసాగ న
క్రూరునిఁగాను పామరుఁడ కృష్ణ భవద్వినుతేమఁ జేయఁగా
నేరనుఁ జాల్ల మేల కరుణించఁగదే మ. 56

ఉ. చేసినదుష్కృతిన్ దునిమి చింతను బాపిటుఁ గౌరవంబుచే
దాసజనాళిలోఁ గలపి ధన్యత నొందఁగఁ జేయుమయ్య యో
భాసురచక్రధారి పరభాసురశౌర్యహత స్వరూప నా
దోసముకొట్టివేయుటకుఁ దోచదుగా మ. 57

చ. పరమకృపానిధే విమలపంకజనేత్ర హరేయటంచు ని
బ్బరమతులై నినున్భజనపాయకఁ జేసినవారిపుణ్యముల్
తరమెవచింప శేషునకుఁ ధాతకునైనను నీదునామముల్
మఱవనివాఁడె పుణ్యుఁడగు మాన్యుఁడునౌ మ. 58

ఉ. కానుకలివ్వఁజాల కతికంఘిగిరీశ ... లట్ల నీ
మానితపాదపద్మములు భావమునందు భజింపజాల నా
దీనతఁ బాపవేల జగతీధవచాలఁగ నమ్మియుండితిన్
దానవసంహరా దురిత దైత్యహరా మ. 59

ఉ.* దండధరుండుఁ బెట్టు పటుదండన కేను భయంబుఁ జెంది నీ
యండనుఁజేరియుంటి నభయంబు ఘనంబుగనివ్వవేమి కో
దండకళాప్రవీణ భవదండనుఁజేరినఁ దానకోటికిన్
దండిగ మోక్షమిచ్చితివి దైత్యహరా మ. 60

చ. మునునిను వేడువారిని నమోఘముగాఁ దయఁజూచినావు న
న్నును నటుఁజూడవేమి శరణో రఘురామ యటంచు వేడుచున్
దినములు దుర్భరంబుగను దీనదయాపర తోఁయుచుందు నీ
వినవున దేమి నామనవి వేదనుతా మ. 61

ఉ. తల్లివిదండ్రివంచు మరిదాత గురుండవటంచు యేను శ్రీ
సల్లలితంబులైన పదసారసముల్ మదినమ్మియుండితే
నల్లసిమేనువాఁడ కరుణారసమెందుకు బుట్టునయ్య నీ
యుల్లమునిండ కల్మషమె యోగినుతా మ. 62

చ. మిమునిటు వేడుచుండగను మెల్లఁగఁ బ్రాణము లెప్పుడోవునో
కమలదళాక్ష వానికిఁ కాలభటుల్ గొనిపోవకుండఁగా
శమనుని కాజ్ఞసేయుము విశాలబలున్ దరి కావలుంచ వే
మము యిసువంటకుండ భవబంధహరా మ. 63

ఉ. రమ్ము విహంగ వాహననిరంతర వైరము నీకునాకు వీ
సమ్మును లేదు నుండినను జక్కఁనిరామ క్షమించినన్ను మీ
సమ్ముఖమందునున్న మునిసంఘములోపల నుంచివేయ వో
సమ్ములుద్ధ్రింపవే దురితసారహరా మ. 64

ఉ. భావములన్ ద్వైతజాల ననుభావములోపల నుంచవేల నా
సామివి నీవుచక్కఁగను శాంతముచేతను రావదేల ని
ష్కామునిఁ జేయవేల భవసాగరనీదుల నీదఁజాల నీ
ధామమునందు దాచగదె దైత్యహరా మ. 65

ఉ. కోపమునాపయిన్ మదినిఁగూరిమిఁ బుట్టదుగావరావు నా
పాపముయేమొగాని యొకమారిటుఁ జూడకనుంటివేమి యో
తాపసబృంద యారితసదా[illegible] ఎహించియుండి తే
నాపదలెల్లఁ బాతు వినుమందగుతా మ. 66

ఉ. ఎంతటివాఁడవయ్య విను మెన్నటికిన్ నినునమ్మరాదు నీ
చెంతనుఁ జేరియుండితెను చిక్కులు బెట్టఁదలంచితౌర నే
నింతకు నేమిజేసితిని నీవుయిటుంగని ఘోరకృత్యముల్
పంతముమాను నాపయిని పాపహరా మ. 67

చ. నినుమఱినమ్మరాదనుచు నేరములెన్నుచు బల్కినాఁడ నీ
మనమున 'ముద్దువాక్యముగ' భావనఁజేయుము రోషగించకే
ననుఁగృపఁజూడు దాసుఁడ ననాదరణీయుడనైతి రోషరా
తనువునిఁకేల నిత్యముది దైత్యహరా మ. 68

ఉ. పాండవి కాంతులన్విడిచి పూజలొనర్చిన వారిదోషముల్
ఖండనలంటివై సధరఁగూలి హరించకయున్న నిత్యమా
ఖండలసంపదల్ భువిని గల్గకయుండును ముక్తికాంత నై
ష్ఠండము నివ్వకున్నఁ తుది దైత్యహరా మ. 69

చ. దశరథరాజగర్భమున ధాత్రి[illegible] బుట్టి యెపుడున్
కుశకములట్ల [illegible] సురాళికిన్ సదా
[illegible] నొందఁజేసి [illegible] సంతసమబ్బునట్లుగా
దశదిశలెల్ల నేలితివి దైత్యహరా మ. 70

ఉ. ఏటికి రామయీపరున హింసనుబెట్టెదు వోర్వఁజాల నీ
పాటికినైన నన్నుఁ దమపాలికిఁ బిల్వుము రంగిశాయి వా
కాటలఁబోచినట్లు ననుఁగావఁగరాద చలంబదేలరా
తాటకసంహరా దురితదైత్యహరా మ. 71

ఉ. శ్రీయుతవాగ్మముల్ పరమునేకసాధుజనాళితో లన
చ్ఛాయలనీను షావ సముదాయముతో నతిశాంతమూర్తివై
రా యభయంబునియ్యగదవే యపరాధినిఁగావవే జగ
గ్గేయ గుణాలవాల ఘనకీర్తిధరా మ. 72

చ. పరభయచక్రధారి భవబంధవిమోచనకారి యేలరా
కంగదు నీమనంబు కనకాంబరధారి యిఁకేమిసేతు యే
తెరగున నాపదల్ గడుతు దీనతఁబెట్టుట మంచియేకదా
వరమునియోగివంద్య బహువ్యాధిహరా మ. 73

ఉ. స్నేహితుఁడైన యావరకుచేలునకున్ ధనసంపదల్ బహూ
త్సాహముతో నొసంగి మరి దాసునిఁగాఁ గృపఁజూచినావు వై
దేహివిభుండ యాకరణి దివ్యముగాఁ గరుణించకున్న యో
శ్రీహరి యెందుఁబోదు సుఁక ఓంతిలుచున్ మ. 74

చ. కరుణయొకింతరాదొ ననుఁ గాచుటకున్ మరివేళగాదొ నా
మొరవిన నీకు నాదరముఁబుట్టకయున్నదొ యిల్లుగాక నన్
గరుణనుఁజూడకుండుటకుఁ గారణమేమి దయాసముద్ర నీ
దరిసెన మివ్వనిన్నగుము దైత్యహరా మ. 75

ఉ. ఘోరములైన పాపములఁ గాల్పఁగఁజాలిన మేటిచక్కు సం
సారుల కెల్ల నీవు సిరి సంపద లిచ్చుటఁజాడవచ్చు నిన్
భూరిగఁగొల్చుభక్తులకు మోక్షమునిచ్చుటఁజాడవయ్యె న
వ్వారుగఁ జేసితేమనుమ మేదనుజా మ. 76

చ. పలుకవదేల యో పతితపావన రామ యటంచుఁ బిల్వఁగా
నలిగినయట్లు నుంటివిఁక నాదరమెప్పుడుఁ బుట్టునయ్య నీ
తలఁపున శంకఁ బూని భవదంఘ్రియుగంబు నమ్మియుంటి స
త్ఫలమునుఁ బొందఁజేయఁగదె పాపహరా మ. 77

ఉ. ఇప్పుడు బ్రోవకున్న మఱియెప్పుడు బ్రోతువు రంగశాయి మా
యప్పవు నీవు చాలఁగను మాదరముంచి ఘనంబులైన నా
తప్పులు గావుమీ యెడను దైన్యముఁ బెట్టఁగ రాదు దీనుఁడన్
దప్పకఁ జేతు మీ భజన దాసుఁడనై మ. 78

ఉ. బంటను దాసపోషబిరుదాంకిత రామ పురారిమిత్ర నా
జంటను బాయకుండఁగను జక్కఁగ రమ్మని వేఁడుకొంటి నీ
వింటివొ లేదొ నాదు మొఱ వీనులసోఁక పరాకదేల నా
దంటకు రావదేల ఘనదైత్యహరా మ. 79

ఉ. ఎంతని వేఁడుకొందు జగతీశ్వర నాపయిఁ బ్రేమ నీకుఁ గా
సింతయునైన లేక మఱి చిక్కులఁ బెట్టఁగ రాదు నా మొఱా
లింతువటంచు నమ్మితి నిలింపులగుంపుల సేలుమేటి క
త్యంతము భారమా నను దయామతిఁ బ్రోచుటఁ గాన రాదుమున్
దంతినిఁ గావ వేగ్రపను దైత్యహరా మ. 80

ఉ. పాపపుబుద్ధిచేత బహుపాపములార్జనఁ జేయుచున్ దురా
లాపములాడుచుండెనని రాఘవ రామ తలంపకయ్య నీ
దాపునఁ జేరియుంటి నను దాసునిగాఁ గృపఁ జూచి నేరముల్
కోపము లేకఁ బాపఁగదె కూర్మిమిత్ర మ. 81

చ. కరివరదా రమారమణ కారుణికోత్తమ భక్తపాల నీ
మఱుగునఁ జొచ్చియుంటి నను బంటుగ నేలుము శాశ్వతంబుగా
పరమపదంబునందు యతిశాంతిగ నమ్మనుపంగఁ గోరితిన్
ధరగుననీవె యావరము శాంతము చే ము. 82

ఉ. ఏమిర రామచంద్ర నను నేలినవాఁడనటంచు వేడితే
కామితదాసుఁగోరికెను గైకొనకుంటివి యుంచుకైన నే
నేమియుఁ జేయువాఁడ నిను నిష్ఠురవాక్యములాడఁజాల రా
మా మనసందు వాదమిఁక మాన్పవుగా మ. 83

ఉ. శ్రీవర నీపదాబ్జములు సేవయొనర్చుచు నమ్మియుంటి నా
భావములోన నో పరమపావనసాహు పురారిమిత్ర న
న్నావఁగ రాక యుండి చిరకాలము చిక్కులఁబెట్టుచుండితే
నావశమౌనె యోర్చుటకు సాయమటే మ, 84

చ. చిలుకను నొక్కవారసతి చేరికఁ బెంచియు దాని మాటికిన్
బిలిచిన రామరామయని భేదము సేయక నీవు నంతనా
లలనకు మోక్షమిచ్చిన పురాణకథల్ నిజమైతె రామ నేఁ
దలఁచఁగ రావదేమి ఘనదైత్యహరా మ. 85

ఉ. నాయముగాదు యింతకఠినమ్ము వహించుట రంగశాయి నేఁ
బాయని మోహజాలముల బంధముచేతనుఁజిక్కి బిల్చితే
నోయనిబల్కరాదె శరణొందిన దాసులఁగావ మేరగా
దా యదువంశపావన రథాంగధరా మ. 86

ఉ. పాఁతకిఁగాచుటే పతితపావనరామ ధరిత్రిలోన వి
ఖ్యాతినిఁబొందు సామికని గానకఁజేసిన దోషసంఘముల్
యాతన బెట్టకుండఁగ దయారసమున్ మదినుంచి బ్రోవవే
పూతకిసంహరా దురితపుంజహరా మ. 87

ఉ. మానవకోటిలో దురితమానసవృత్తుఁడంచుఁ దలంచి నీమదిన్
హీనతఁజేయుచుండితివి యింతియెగాని దయామయుండవై
బూనిన దోషముల్ దునిమి మోదమునియ్యవు యింతవంతమా
దీనుఁడ నీదయాంబుధిని దేల్చఁగదే మ. 88

ఉ. నాసరిదైనపాతకుల నార్తులనెందఱిఁ గాచితో జగ
ద్వ్యాపివి గాన మిమ్ముఁ గను దానవసూతి తలంచినంతనే
భాసురరూపుతో వెడలి భక్తునిఁ గాచియు సేమనన్ను నా
యాసముఁ బెట్టుటో దురితాళిహరా మ. 89

ఉ. నేనొనరించుపాపము లనేకము గుంపులుగూడియుండె రా
మా నుడివానినెవ్వరును బాపెడివారెటు లేదుగాన రా
వే నఘసంఘముల్ దునుమ వేళ్ళవు నీవె పరాకదేల తే
నే ననుఁ గావరమ్మ యతివేగముగా మ. 90

ఉ. మేలుగ దాసకోటికి నమేయఫలంబులు నివ్వఁజాలి నా
పాలికి రాక నీవు పరిపాలనసేయక రామనామ మే
మూలను దాచుకోఁగలవు ముక్తిప్రదాయక నాకుఁ దెల్పవే
చాలఁగఁ జిక్కులన్నిడకఁ జక్రిధరా మ. 91

ఉ. ఏనిఁక నెంతవేఁడినను నేమనవైతివి రామచంద్ర యా
దీనతఁ బాపి చక్కఁగను దిక్కయి ప్రేమనుగావకుండినన్
దీనులఁ గావ నీవె మఱిదిక్కనుమాట లబద్ధమౌనుగా
గాన వలంబుమాని ననుఁ గావఁగదే మ. 92

ఉ. రామయనేటినామ మపారార్తుల నిర్వదిరామ యోవరం
ధామ గుణాభిరామ నృప తారకనామ వినీల నీరద
శ్యామ కళాభిరామ భవసాగరము గ్రత నొందకుండఁగా
క్షేమముగాను నన్ను దరిఁజేర్పఁగదే మ. 93

చ. జలచరరూపమై మతిగసాగరమున్ జొచ్చిహయగ్రీవున్
దలములుచేసి యాగమము దక్కఁదెచ్చి విరించికిచ్చి రం
జిలు దయతోఁ బ్రవేశముల కోరివిద్యలు సాధించవే
దెలిపితివంగి తీవకద దేవవరా మ. 94

[illegible]

[illegible] సమందముగా నసించునకేని [illegible]

[illegible] చేతనున్నా ము. 101

[illegible] సచింత్య[illegible] [illegible]

[illegible] [illegible]

[illegible] బుద్ధముగా [illegible] [illegible]

[illegible] ము. 102

[illegible] [illegible] [illegible]

[illegible] [illegible]

[illegible] [illegible]

[illegible] నేనుపుగా ము. 103

[illegible] [illegible]

ఎపిటా జ్ఞాలు సాహిత్య రాక్షసులు

13412